విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

శుక్రవారం 12, డిసెంబరు -2025 4 పేజీలు



ఫైల్స్ క్లియరెన్స్‌లో నెల్లూరు జిల్లాకు రెండోస్థానం

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: ఫైల్స్ క్లియరెన్స్ లో నెల్లూరు జిల్లాకు రెండోస్థానం లభించింది. కలెక్టర్ హిమాన్షు శుక్లను ప్రత్యేకంగా అభినందించిన సీఎం చంద్రబాబు నాయుడు జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ఫైళ్లను వేగంగా పరిష్కరించడంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల రెండోస్థానంలో నిలిచారు. రాష్ట్రవ్యాప్తంగా ఫైళ్లను త్వరగా పరిష్కరించడంలో కలెక్టర్ల పనితీరుకు సీఎం చంద్రబాబు నాయుడు బుధవారం ర్యాంకులు ప్రకటించారు. సెప్టెంబర్ 9 నుంచి డిసెంబర్ 9 వరకు మూడు నెలల్లో ఈ-ఫైల్స్ క్లియరింగ్‌లో కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మొదటి స్థానంలో ఉండగా, నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ద్వితీయ స్థానంలో, విజయనగరం జిల్లా కలెక్టర్ రామ సుందర్ రెడ్డి తృతీయ స్థానంలో నిలిచారు. జిల్లాలో గడిచిన మూడు నెలల్లో వివిధ శాఖల నుంచి 682 ఫైల్స్ రాగా 628 ఫైళ్లను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఫైల్స్17 గంటల్లో క్లియర్ చేశారు. ఈ మేరకు సీఎం కలెక్టర్ హిమాన్షు శుక్లను ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తితో జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని సూచించారు.

ట్రాఫిక్ సమస్యను పరిష్కరించండి

- కోమిట్ల బస్సులకు అడ్డాగా మారిన పాత ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం రోడ్డు
- ఇరుకుగా మారిన నక్కలోళ్ల సెంటర్
- పాదచారులకు ఇబ్బందులు లేకుండా చూడాలి: సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి డిమాండ్

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: కోమిట్ల బస్సులకి అడ్డాడా పాత ఎస్సీ కార్పొరేషన్ ఆఫీస్ రోడ్డు మారిందని, అక్కడ బస్సులు నిలపకుండా కమిషనర్ చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు నగరంలోని ఆత్మకూరు బస్టాండ్ రోడ్ నిర్మాణంలో ఉండగా, పాత ఎస్సీ కార్పొరేషన్ ఆఫీస్ ఎదుట రోడ్డు బ్లాక్ అయిన సందర్భంగా ఆ రోడ్డు అంత కోమిట్ల బస్సులు నిలుపుతున్నారు. బీసీ కార్పొరేషన్, మెప్మా ఆఫీస్, వెలుగు ఆఫీస్ లతో పాటు పవర్ సబ్ స్టేషన్ ఆఫీసుకు మార్గంగా ఉన్నటువంటి రోడ్డుకి అడ్డంగా బస్సులు పెడుతూ ఆఫీసులకు వచ్చి పోయే వాహనాలకు, ప్రజలకు ఇబ్బంది కలుగజేయటమే కాకుండా, అటువైపు వెళ్లే ప్రయాణికుల అసౌకర్యానికి మూలకారణ మవుతున్నారు. రాజకీయ నాయకుల అండదండలతో యథేచ్ఛగా కోమీట్ల బస్సులకి అడ్డుఅదుపు లేకుండా రోడ్లపై ప్రత్యేకమైన బస్టాండ్ గా మార్చుకొని అక్కడ వాహనాలను నిలుపుతుంటే మున్సిపల్ కమిషనర్ పట్టించుకోకుండా నిమ్మకు నీరు ఎత్తినట్లు ఉన్నారు. అదేవిధంగా అక్కడ రోడ్డు మీద వ్యాపారం చేసుకుంటున్నా నక్కలోళ్ళ తమ వ్యాపారాలను రోడ్డుపైకి ముందుకు జరిపి రోడ్డుమీద కనీసం ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లేందుకు ఇబ్బంది పడే విధంగా ఉన్నదని, ఆ ప్రాంతంలో ఇప్పటికైనా కమిషనర్, నగర పోలీసు అధికారులు సంయుక్తంగా పర్యటించి ఆ ప్రాంతంలోని ప్రయాణికులకు రోడ్డు మీద వెళ్లే వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన పోలీస్, మున్సిపల్ అధికారులను కోరారు. ఇటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకముందే స్పందించి అక్కడ బస్సులు పెట్టకుండా ఆపాలన్నారు. నిర్మాణం పూర్తయ్యేంతవరకు అటువైపు కోమిట్ల బస్సులు తిరగకుండా తగు చర్యలు తీసుకోకోవాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని, అధికారులు ఆ పరిస్థితి కి తీసుకురావద్దని తక్షణం అక్కడ ఉండే సమస్యను పరిష్కరించి ట్రాఫిక్‌కు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు.

ఇఫ్కో కిసాన్ ప్రత్యేక ఆర్థిక మండలికి కేబినెట్ ఆమోదం

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: ఇఫ్కో కిసాన్ ప్రత్యేక ఆర్థిక మండలి ఏర్పాటుతో నెల్లూరు జిల్లాలో పారిశ్రామిక పురోగతికి నూతన శకం ప్రారంభమైందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అన్నారు. నెల్లూరు జిల్లా రాచర్ల పాడు గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన ఇఫ్కో కిసాన్ ప్రత్యేక ఆర్థిక మండలిగా గురువారం జరిగిన క్యాబినెట్ లో ఆమోదించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల గురువారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఇఫ్కో కిసాన్ సెజ్ లిమిటెడ్ సంస్థ నెల్లూరు జిల్లాలో 2,776 ఎకరాల్లో మల్టీ-ప్రొడక్ట్ స్పెషల్ ఎకనామిక్ జోన్‌ను అభివృద్ధి చేస్తోంద న్నారు. ఈ ప్రాజెక్టులో మొత్తం రూ.870 కోట్ల పెట్టుబడులతో మౌలిక వసతులు కల్పించనున్నారు. ఈ సెజ్ ద్వారా ప్రత్యక్ష 30 వేలు, పరోక్షంగా 40 వేలు మొత్తం కలిపి సుమారు 70,000 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. అదనంగా మరిన్ని యూనిట్లు స్థాపించబడితే 29,400 మందికి ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు ప్రోత్సాహకాలను అందిస్తోంది. ఇప్పటికే మూడు ప్రధాన సంస్థలు పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు ఎంఓయులు కుదుర్చుకున్నాయి. మరికొంత మంది పారిశ్రామిక వేత్తలు పరిశ్రమలను స్థాపించేందుకు ముందుకు వస్తున్నారన్నారు. ఈ సెజ్ నెలకొనడం వల్ల ఎంఎస్ఎంఈ, ఎస్ఎంఈ పరిశ్రమలకు మంచి అవకాశాలు లభించడంతో పాటు ఎగుమతులు గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. దీంతో స్థానిక ప్రజలకు భారీ ఉపాధి, వ్యాపారఅవకాశాలు, ఆర్థికాభివృద్ధి వంటిప్రయోజనాలు కలుగనున్నాయని తెలిపారు. పార్క్ పూర్తి అభివృద్ధితో కావలి-నెల్లూరు మధ్య కీలక ఆర్థిక కారిడార్‌గా మారనుందని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

హెూసియరీ, రెడీమేడ్ గార్మెంట్ క్లస్టర్ కోసం కామన్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు వాస్తవమేనా?

లోక్ సభలో ప్రశ్నించిన ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: మైక్రోఅండ్ స్మాల్ ఎంటర్ ప్రైజెస్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరులో హెూసియరీ, రెడీమేడ్ గార్మెంట్ క్లస్టర్ కోసం ఒక కామన్ ఫెసిలిటీ సెంటర్ 2021లో ఆమోదించబడిందా అని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి. లోక్ సభలో ఈ మేరకు గురువారం పలు ప్రశ్నలు వేశారు. ప్రాజెక్ట్ కోసం ప్రభుత్వం ఇప్పటివరకు ఎన్ని నిధులు విడుదల చేసిందని ప్రశ్నించారు. మార్చి, 2025 నాటికి ప్రాజెక్టు పూర్తి కావాల్సి ఉన్నా.. పూర్తి చేయడంలో జాప్యానికి గల కారణాలపై వివరాలు కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నలకు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల సహాయ మంత్రి సుశ్రీ శోభ కరండ్లజే సమాధానం ఇచ్చారు. మైక్రో అండ్ స్మాల్ ఎంటర్‌ప్రైజెస్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద, ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరులోని హెూసియరీ అండ్ రెడీమేడ్ గార్మెంట్స్ క్లస్టర్‌లో కామన్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు ప్రతిపాదనను 2021-22 ఆర్థిక సంవత్సరంలో 8.2298 కోట్ల మొత్తం ప్రాజెక్టు వ్యయంతో ఆమోదించారని చెప్పారు. ఇందులో ఇప్పటివరకు విడుదల చేసిన మొత్తం గ్రాంట్ 4.03256 కోట్లు కాగా ప్రాజెక్ట్ ఇప్పటి వరకు 57.92% పూర్తయిందని చెప్పారు. 2025 ఆగస్టు 8 వరకు జరిగిన జాతీయ ప్రాజెక్ట్ అప్రూవల్ కమిటీ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం మార్చి, 2026 వరకు ప్రాజెక్టు పూర్తికి గడువు పొడిగించాలని అభ్యర్థించగా ఆమోదం లభించినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ నివేదనల ప్రకారం కోవిడ్ -19 మహమ్మారి ప్రభావం, టెండర్లు మరియు సేకరణ ప్రక్రియలో జాప్యాలు ఆలస్యానికి కారణాలుగా చెప్పారు.

విద్యార్థులకు చాగంటి ప్రవచనాలు ఎంతో ఉపయోగకరం

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: విద్యార్థులలో నైతికత, క్రమశిక్షణ, సమాజం పట్ల గౌరవం పెంపొందించే విధముగా బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర రావు ప్రవచానాలు ఎంతో ఉపయోగ పడతాయని, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. పాటశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక కస్తురిభా కళా క్షేత్రములో విలువల విద్యా సదస్సు పై ప్రభుత్వ సలహా దారు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర రావు చే ప్రవచనం నిర్వహించారు. సరస్వతి విగ్రహానికి పూలమాలు వేసి అనంతరం జ్యోతి ప్రజ్వలన, ప్రార్ధనా గీతం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాటశాల విద్యా శాఖల అభివురుద్ధికి తగు సూచనలు, సలాహాలు కొరకై బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర రావు సేవలు వినియోగానికై వారిని ప్రభుత్వ సలహా దారునిగా నియమించినదని తెలిపారు. భారతీయ సనాతన ధర్మాలతోపాటు, తల్లితండ్రులు, గురువులపట్ల నైతిక విలువలు తెలియచేసి విద్యార్ధులలో అవగాహన అవసరం అన్నారు. ప్రభుత్వ సలాహా దారునిగా ఆయన ఆలోచనలు, అనుభవాలు ఎంతో ఉపయోకరమని తెలిపారు. వారి ప్రవచనాలు జీవనమార్గదర్శకమని, సమాజ మార్పునునకు ఉపయోగపడతాయని అన్నారు. జ్ఞానం మార్గాన్ని, విలువలు గమ్యానికి చేరుస్తాయని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యా వేత్తలు విద్యాభివృద్ధిపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. యస్.సి.ఈ.ఆర్.టి, డైరెక్టర్ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ విలువలు, విద్యా సదస్సు కర్త, కర్మ ప్రవచన వాచస్పతి బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర రావు అని హృదయ పూర్వక పాదాభివందనాలు తెలిపారు. విలువలతో కూడిన విద్యనూ అందింహడం కోసం వారిని ప్రభుత్వం సలహాదారునిగా నియమించినదని కొనియాడారు. వారు 42 రోజులలో రామాయణం, భాగవతం 30 రోజులలో శివ పురాణం పూర్తీ చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థయఫ్సిఐలో పనిచేస్తూ పదవీవిరమణ పొందారన్నారు వారు ప్రవచానలు చేస్తారన్నారు అనంతరం చాగంటి కోటేశ్వర రావు విలువలు విద్యా సదస్సు పై సుమారుగా 45 నిముషాల పాటు పిల్లలను, ఉపాధ్యాయులను, పిల్లల తల్లి తండ్రులను ఉద్దేశించి ప్రవచించించి అందరిని అలరించారు. కార్యక్రమ అనంతరం పలువురు విద్యార్ధిని విద్యార్ధులు నవ్యశ్రీ, సందీప్, మేఘన, ఆస్మిన్, ధనలక్ష్మి, నిఖిల్ అడిగిన ప్రశ్నలకు పిల్లలకు అర్ధమయ్యేలా వివరముగా వివరించారు. తదుపరి చాగంటి కోటేశ్వర రావును సత్కరించారు. ఈ కార్యక్రమములో విద్యా శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలాకులు లింగేశ్వరరెడ్డి, విద్యాశాఖాధికారులు, విద్యార్ధినీ విద్యార్ధులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా విద్యా శాఖాధికారి వందన సమర్పణ తో కార్యక్రమం ముగిసింది.

మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణం విద్యార్థుల బాధ్యత

ఆర్డీఓ సన్నీ వంశీకృష్ణ

విశాలాంధ్ర-కావలి: విద్యార్థులకు ర్యాగింగ్ మొదటి శత్రువైతే, మాదక ద్రవ్యాలు రెండవ శత్రువు అని కావలి రెడ్ క్రాస్ అధ్యక్షులు మరియు ఆర్డీఓ పేర్కొన్నారు. గురువారం పీబీఆర్ విశ్వోదయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఆధ్వర్యంలో భారీ యాంటీ-డ్రగ్ మరియు యాంటీ-ర్యాగింగ్ అవగాహన కార్యక్రమం జరిగింది. కావలి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ యం సన్నీ వంశీకృష్ణ సూచన మేరకు డ్రగ్స్ దుర్వినియోగం మరియు ర్యాగింగ్‌పై జీరో టాలరెన్స్ వైపు సంస్థ యొక్క నిబద్ధతను బలోపేతం చేయడానికి, ఇన్‌స్టిట్యూట్ యొక్క యాంటీ-ర్యాగింగ్ సెల్ మరియు యూత్ రెడ్‌క్రాస్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. సెమినార్‌హాల్, కాటన్‌బ్లాక్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుర్వినియోగం యొక్క చట్టపరమైన మరియు సామాజిక పరిణామా లను, అలాగే ర్యాగింగ్ కార్యకలాపాలపై కఠినమైన చర్యలను గురించి వివరించారు. ర్యాగింగ్ మరియు మాదక ద్రవ్యాల కారణంగా ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు తన విద్యార్థి జీవితంలో చూసానని అన్నారు. మాదకద్రవ్యాలకు బానిసయ్యి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఆయన విద్యార్థులను కోరారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డా. వి.అనిల్ కుమార్ మాట్లాడుతూ, సురక్షితమైన, మాదకద్రవ్యాలు లేని, మరియు సహాయకారిగా ఉండే అకడమిక్ వాతావరణాన్ని నిర్ధారించడానికి సంస్థ తీసుకుంటున్న చర్యలను వివరించారు. కావలి రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ బెజవాడ రవికుమార్ మాదకద్రవ్యాలు ఆరోగ్యంపై చూపే ప్రభావం, నష్టాలను వివరించారు. ప్రముఖ న్యాయవాది, మాజీ ఏజిపి పొట్లూరు శ్రీనివాసులు మాట్లాడుతూ, యాంటీ-ర్యాగింగ్ మరియు యాంటీ-డ్రగ్ చట్టాలకు సంబంధించిన న్యాయపరమైన చర్యలు, శిక్షలు, జరిమానాలు మరియు విధానాల గురించి వివరించారు. అనంతరం మాదకద్రవ్య వ్యతిరేక ప్రచార వారోత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. కావలి రెడ్ క్రాస్ బాధ్యులు డి.రవి ప్రకాష్, బి.ప్రసన్న కుమార్, ఎన్.ప్రణీత్, జి.హరనాథ్, ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ కోఆర్డినేటర్ డా. ఎస్.గిరీష్ గాంధీ, కో కోఆర్డినేటర్ డా. ఎండి. హయత్ రజ్వీ, యాంటీ-ర్యాగింగ్ సెల్ కన్వీనర్ ప్రొఫెసర్ పి.ఈశ్వరయ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులు కె.హరినారప రెడ్డి, ఆరికట్ల మధుసూదనరావు, గొట్టిపాటి మనోరమ, సభ్యులు బెజవాడ అభిసాగర్ తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించని నావూరు సచివాలయ సిబ్బంది

విశాలాంధ్ర-పొదలకూరు: పొదలకూరు మండలంలో రోజు రోజుకి సచివాలయ సిబ్బంది సమయ పాలనలో నిర్లక్ష్య ధోరణి అవలంబి స్తున్నారు. మండలంలోఏదో ఒక సచివాలయం ప్రతిరోజు 11 గంటల తర్వాత మాత్రమే తెరుచుకుంటున్నట్లు సమాచారం. తెరిచినప్పటికీ ఒకరిద్దరు సిబ్బంది మాత్రమే సచివాలయంలో కనిపిస్తున్నారు. మిగతావారు ఎక్కడికి వెళ్తారో.. ఏం చేస్తారో ఎవరికీ తెలియడం లేదు. అడిగితే ఫీల్డ్ వర్క్ కు వెళ్లారని నిర్లక్యంగా సమాధానం చెబుతున్నారు. పొదలకూరు మండలం నావూరు సచివాలయం 11 గంటలు గడిచిన నావూరు సచివాలయం తలుపులు తెరుచుకోలేదు. 11 గంటల 28 నిమిషాలకు సచివాయం తాళాలు తీశారు. కనీసం మూమెంట్ రిజిస్టర్ లో కూడా రాసే పరిస్థితి కనిపించడం లేదు.పొదలకూరు మండలం నావూరు సచివాలయం ఎప్పుడు నిర్లక్ష్యం దర్శనమిస్తుందని పలు ఆరోపణలు వస్తున్నాయి.11 గంటలు దాటే వరకు కనీసం సచివాలయం తలుపులు కూడా తెరవలేదు.సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించడం లేదని ఆరోపణలు ఉన్నాయి. సిబ్బంది ఎప్పుడు వస్తారోనని గ్రామస్తులు సచివాలయం బయట పడిగాపులు కాస్తున్నారు. మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ లోపంతోనే ఇదంతా జరుగుతోందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించేలా చర్యలు చేపట్టవలసినదిగా గ్రామస్థులు కోరుతున్నారు.

వృత్తి విద్యా కోర్సులకు ఓజేటి ప్రోగ్రాం

విశాలాంధ్ర-పొదలకూరు: ప్రభుత్య జూనియర్ కళాశాల పొదలకూరు లో ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం చదువుతున్న వృత్తి విద్యా కోర్సు విద్యార్థినీ, విద్యార్థులు రాష్ట్రప్రభుత్వం ఆదేశాల మేరకు ఓజేటి ప్రోగ్రాంలో భాగంగా నవంబర్ 22 -2025 నుంచి డిసెంబర్ 30 -2025 వరకు ఎంపీడీవో ఆఫీసు నందు ఎంపీడీవో ఆధ్వర్యంలో ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయంలో శిక్షణను ఇచ్చారు. ఆఫీసు లో ఏపీవో ఇచ్చిన రికార్డ్స్ రాయడం, ఫైలింగ్ చేయడం రికార్డ్ మెయింటేన్ చేయడం జరిగింది.దీని ద్వారా వృత్తి విద్యలో చదువుతున్న విద్యార్ది విద్యార్థినులకు త్వరగా ఉపాధి కల్పించడం జరుగుతుంది. ఈ ఓజేటి ప్రోగ్రాంలో భాగంగా ఈ రోజు ప్రభుత్య కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీ నారాయణ, సివిక్స్ లెక్చరర్ జనార్ధన్, వృత్తి విద్య లెక్చరర్స్ పెంచలయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

కర్మకాండలకు హాజరైన కాటంరెడ్డి

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలుమండలం అనంతబొట్ల వారికండ్రికలో అనారోగ్య కారణాలతో ఇటీవల మృతి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు చల్ల మల్లికార్జున కర్మకాండలకు గురువారం మాజీ శాసన సభ్యుడు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి హాజరయ్యాడు. అనంతరం అనారోగ్య కారణాలతో బాధపడుతున్న ఏ బి కండ్రిక మాజీ సర్పంచ్ నాగూరును పరామర్శించి వైద్యచికిత్సకు సంబంధించిన వివరాలు అడిగితెలుసుకున్నాడు. ఈ సందర్భంగా ఏబి కండ్రిక కూడలిలో పలువురు రైతులతో ఆయన ముచ్చటించాడు. పైకార్యక్రమంలో ఆయనవెంట సీనియర్ నాయకులు బాలకృష్ణం రాజు, గోసాలగోపాల్ రెడ్డి, కరెద్దుల రాజేష్, లేళ్ళపల్లి జయరాం, ఏసుపాదం, పుట్టాసుబ్బారావు తదితరులు ఉన్నారు.

పొగాకులో అన్యపదర్ధలు నిర్మూలన మీద శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలం గురువారం శాఖ వారం గ్రామంలో పొగాకు రైతులకు పొగాకు లో పురుగు మందుల అవశేషాలు నిర్మూలన, అన్య పదార్థాలు నిర్మూలన, తల ట్రుంచుట, పొగాకు ఉత్పత్తిలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు శిక్షణ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో 27వ పొగాకు బోర్డు వేలం కేంద్రం నిర్వహాణాధికారి బి. చంద్ర శేఖర్ మాట్లాడుతూ పొగాకు పంటలో ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటించాలని తెలిపారు. నారును తగిన సమయం లో పొలంలో నాటలని పేర్కొన్నారు. సమగ్ర సస్య రక్షణ చర్యలు,ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటిస్తూ మంచి దిగుబడుతో పాటు నాణ్యమైన పొగాకును ఉత్పతి చేయవచ్చు అని తేలిపారు. రైతులు ఉత్తమ యజమాన్య పద్ధతులను పాటించాలి. విచ్చలవిడి గా పురుగుమందులు వాడటం వలన వచ్చే అనర్థాలు వివరించారు. సీనియర్ గ్రేడింగ్ ఆఫీసర్ రాజ గోపాల్ మాట్లాడుతూ బోర్డు వారు సిఫారసు చేసిన పురుగు మందులనే ఉపయోగించాలన్నారు. రసాయనిక ఎరువులు, పురుగు మందులు వాడకం లో తగు జాగ్రత్తలు పాటించాలని ప్రధానం గా జీవామృతం ఎరువులను పచ్చిరోట్ట ఎరువులు వాడాలని అన్నారు. కార్యక్రమంలో ఐ.టి.సి కంపెనీ ప్రతినిధి విజయ్, జి.పి.ఐ కంపెనీ ప్రతినిధి ఉన్నం శ్రీనివాస్, పొగాకు రైతులు, పొగాకు బోర్డు క్షేత్ర సహాయకులు నాగేంద్ర, ఆశ్చర్య బాబు రైతులు పాల్గొన్నారు.

మరుపూరు గిరిజన కాలనీ నందు పర్యటించిన బొబ్బేపల్లి

విశాలాంధ్ర-పొదలకూరు: డిప్యూటీ సీఎం పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు సర్వేపల్లి నియోజకవర్గం లోని పొదలకూరు మండలం మరుపూరు గిరిజన కాలనీ నందు పర్యటించారు. కాలనీవాసుల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకి చేరువలో ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పేదలకు అండగా పంచాయతీల అభివృద్ధి లక్ష్యంగా వాళ్ళ సమస్యలను అడిగి తెలుసుకుని సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు ముందుకు వేస్తుందన్నారు. అందులో భాగంగా మరుపూరు గిరిజన కాలనీలో వాళ్ళ యొక్క పాత ఇల్లు స్లాబులు ఉరుస్తూ ఉన్నాయనేటువంటి విషయాన్ని మా దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆ కాలనీ లో నివాసం ఉన్నటువంటి కొంతమందికి రేషన్ కార్డులు ఆధార్ కార్డులు ఉండటానికి ఇల్లు వీటన్నిటిని కూడా స్థానిక సచివాలయంలో అప్లై చేసుకోమని చెప్పడం జరిగింది వారికి ఏదైనా ఇబ్బందులు ఉన్న ఆరోగ్య సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకువచ్చిన ఎడల వాటిని మేము మాట్లాడి పరిష్కరించేందుకు వారికి అండగా ఉండేందుకు మేము సైతం అంటూ జనసేన పార్టీ నుంచి కూటమిలో భాగంగా వారిని అన్ని విధాలు ఆదుకునే దానికి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. అదేవిధంగా వాళ్ళ కాలనీ కి సంబంధించి ఉన్న ఇబ్బందులను స్థానిక శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టి కూడా తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని చెప్పి వాళ్లకి హామీ ఇచ్చారు. ఇది ప్రజా ప్రభుత్వం ప్రజల కోసమే నిరంతరం పనిచేస్తుంది గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని స్థాపిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సందూరు శ్రీహరి, శివరాత్రి సందీప్, పొట్లూరు సుబ్రహ్మణ్యం, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

విభజన వలన కండలేరు మట్టి కట్టలో....
మట్టి మాత్రమే పొదలకూరు ప్రజలకు దక్కుతుంది

విశాలాంధ్ర-పొదలకూరు: ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రి కి అధికారులు సరైన సమాచారం ఇవ్వ నందునే మండలాల అశాస్త్రీయ విభజన జరిగిందని పొదలకూరు మండల బిజెపి నేతలు పేర్కొన్నారు. పొదలకూరులోని జలవనరుల శాఖ కార్యాలయం వద్ద గురువారం బిజెపి ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కండలేరు జలాలపై ఉన్న హక్కులని కోల్పోతామన్నారు.కండలేరు డ్యాం విభజన జరిగితే పొదలకూరు మండలానికి తీరని నష్టం జరుగుతుందని తెలిపారు. నెల్లూరు జిల్లా నుండి రాపూరు కలువాయి మండలాలు వేరు చేస్తే కండలేరు డ్యామ్ ను కోల్పోతామన్నారు.వందల సంవత్సరాల నుండి కండలేరు నది నీటి మీద పొదలకూరు మండలంలోని పలు గ్రామాలు ఆధారపడి ఉన్నాయన్నారు. కండలేరు నది మీదనే డ్యామ్ నిర్మించారు. డాం నిర్మాణం నిర్వహణ తిరుపతి జిల్లా అధికారులకు వెళుతుందన్నారు. కరువు సమయంలో నీటి నీటి మీద ఉన్న సహజ హక్కులు పొదలకూరు ప్రజలు కోల్పోతారని పేర్కొన్నారు. మా హక్కులు హరింపబడతాయన్నారు.కండలేరు డ్యామ్ కంటే ఎత్తుగా ఉన్న గ్రామాలలో హై లెవెల్ కెనాల్ ద్వారా నీటి సరఫరా జరుగుతుందన్నారు. 18 గ్రామాలపై కరువు సమయంలో నీటి సంక్షోభం ఏర్పడుతుందన్నారు.మండలాల విభజన సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు అధికారులు సరైన సమాచారం ఇవ్వలేదని భావిస్తున్నామన్నారు. విభజన వలన నీటి కష్టాలు. నీటి వివాదాలతో కండలేరు జలాశయం ఉంటుందన్నారు. నిల్వ ఉన్న నీరు మాత్రం తిరుపతి జిల్లాకు, డ్యాం మట్టికట్ట పొదలకూరు ప్రజలకు మిగులుతుందన్నారు. అశాస్త్రీయ విభజన వలన పొదలకూరు ప్రజల నోట్లో మట్టి కట్ట మట్టిని మాత్రం పొదలకూరు ప్రజలకు మిగల్చవద్దని బిజెపి కార్యకర్తలు ధర్నా చేశారు. బిజెపి మండల అధ్యక్షుడు పూల ప్రశాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పొదలకూరు టౌన్ అధ్యక్షులు సిరిగిరి ఓబులేసు, మండల ఉపాధ్యక్షులు చొప్ప వెంకటేశ్వర్లు, రాచపూటి ధనంజయ రావు, మండల ప్రధాన కార్యదర్శి అక్కేం జనార్దన్ రెడ్డి, మండల కార్యదర్శి పసుపులేటి శ్రీనివాసులు, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు బొడ్డు గురుస్వామి, బల్లి పిచ్చయ్య, రంగారావు, చింతగింజల సుబ్రహ్మణ్యం, పోతురాజు రామ్మోహన్, పాపిశెట్టి శ్రీహరి, వాకా శ్రీనివాసులు, మాజీ మండల అధ్యక్షులు సంగన పెంచలరెడ్డి, నారాయణ తదితర భారతీయ జనతా పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ సీనియర్ నేతపై దాడి

విశాలాంధ్ర-దగదర్తి: మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు వడ్డే శ్రీకాంత్ నాయుడు పై హైదరాబాద్ లో దాడి జరిగింది. దుండగులు మారణాయుదాలతో హత్యయత్నం చేశారు. తలకు, శరీరానికి బలమైన గాయాలు అయ్యాయి. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో శ్రీకాంత్ చికిత్స పొందుతున్నాడు. మండలంలో జరుగుతున్న ఇటీవలి పరిణామలే దాడికి కారణమని టీడీపీ శ్రేణులు భావిస్తున్నారు.

ఆర్టీసీ స్వచ్ఛతకు కృషి చేస్తున్న సన్నపురెడ్డికి అభినందనలు

విశాలాంధ్ర-కావలి: స్వచ్ఛ ఆర్టీసీ కోసం చైర్మన్ సురేష్ రెడ్డి రీజియన్ పరిధిలోని డిపోలన్నిటికీ శుభ్రతకు ఉపయోగపడే పరికరాలను అందించిన సందర్భంగా ఆయనకు ఈ సామాజిక ఉద్యమంలో మేము కూడా అండగా ఉంటామని నేడు నెల్లూరులో కలిసి అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఇప్పటివరకు ఎక్కడ లేని విధంగా డిపోలలో ఆయన స్వచ్ఛమైన వాతావరణ ఆశిస్తూ గత ఏడాదికాలంగా చేస్తున్న కృషి నేడు తారస్థాయికి చేరుతూ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆధ్వర్యంలో అన్ని డిపోల వారికి పరికరాలను అందించడం అభినందనీయం. ఈ కార్యక్రమంలో జిల్లా టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యులు కుట్టుబోయిన బ్రహ్మానందం, మాజీ విద్యార్థి నేత సీనియర్ జర్నలిస్టు జయ ప్రతాపరెడ్డి, ఒకటవ పట్టణ అధ్యక్షుడు మంద కిరణ్ కుమార్, యువ మోర్చ నేతలు పల్లపోతుల సాయి కృష్ణ, దేవాండ్ల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆందోళనలో నాగులవరం గ్రామస్తులు

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలం నాగులవరం లోని గ్రామస్తులు ఒరిగిన విద్యుత్ స్తంభాలు వాహనాలకు తగిలేలా వేలాడుతున్న విద్యుత్తు తీగలతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అక్క రాజు వారి కండ్రిక విద్యుత్ సబ్ స్టేషన్ నుండి సోమేశ్వర పురానికి పొలాలలో వెళ్లే త్రీ ఫేసు విద్యుత్ స్తంభాలు వ్యవసాయ పొలాలలో ఒరిగి ఉన్నాయి వ్యవసాయ పనులు చేసుకునే సమయంలో స్తంభాలు పడి రైతులకు ఇబ్బంది జరిగే పరిస్థితులు నెలకొన్నాయి నాగులవరం శివాలయంలో స్వామివారి ఊరేగింపు సమయంలో విద్యుత్తు తీగలు తగిలి ప్రమాదం సంభవించే పరిస్థితులు నెలకొని ఉన్నాయి దాంతో గ్రామంలోని రైతులు స్థానిక శాసనసభ్యుని ద్వారా విద్యుత్ శాఖ ఏడి కి చెప్పించినప్పటికీ స్థానిక అధికారులు స్పందించడం లేదని భారీగా ముడుపులు చెల్లించిన లే అవుట్ల వ్యాపారస్తులకు తక్షణం స్పందిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులకు గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు

షిరిడి సాయిబాబాకు ప్రత్యేక అభిషేకాలు



విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు గ్రామం లోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్న ప్రసాద సమర్పణ కార్యక్రమం చేశారు. అర్చకులు శశి కుమార్ శర్మ పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమాలకు ఉభయ దాతలుగా మనుబోలు గ్రామానికి చెందిన పాపన నరసింహులు, లక్ష్మమ్మ కుమారుడు పాపన సుమన్, అనిత దంపతులు వీరి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాల స్వీకరించారు.

యూనియన్ నూతన గౌరవ అధ్యక్షులుగా వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-కావలి: కావలి ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ కావలి పట్టణ కార్యాలయంలో యూనియన్ కమిటీ సమావేశం నిర్వహించారు ఈ కమిటీ సమావేశంలో 12 మంది కమిటీ సభ్యులు యూనియన్ నూతన గౌరవ అధ్యక్షుల ఎన్నికను ఆమోదించిన సందర్భంగా కావలి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లీ అంకయ్య అనుమతితో ఫారెస్ట్ డిపార్ట్మెంట్లో రిటైర్డ్ అయిన గతంలో కావలి నియోజకవర్గం లో సుదీర్ఘ అనుభవం కలిగిన సీనియర్ ఎం.వెంకటేశ్వర్లను యూనియన్ నూతన గౌరవ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. 60 సంవత్సరాలు దాటిన వారి స్థానంలో మరణించిన వారి కుటుంబానికి ఒకరికి ఉద్యోగం కల్పించాలని పారిశుద్ధ్య కార్మికులకు సబ్బులు చెప్పులు కొబ్బరి నూనె యూనిఫారం ట్లౌజులు హెల్త్ కార్డులు ఇవ్వాలని డైలీ వేజ్ కార్మికుల జిల్లా మినిమం వేజ్ జిల్లా కలెక్టర్ 2025 2026 పెరిగిన ధరలకు అనుకూలంగా డైలీ వేజ్ వర్కర్స్ కమిటీ పారిశుద్ధ్య కార్మికులకు వేతనం రూ 597 లుగా నిర్ణయించారని కమిటీ ఏదైతే నిర్ణయించిందో ఆ మేరకు డైలీ వేజ్ వర్కర్స్ వేతనం మున్సిపల్ ప్రభుత్వ అధికారులు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని తక్షణమే అమలు చేయాలని మున్సిపల్ కార్మిక సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో ఉద్యమానికి సన్న సిద్ధం అవుతామన్నారు. ఈ కార్యక్రమానికి యూనియన్ అధ్యక్ష కార్యదర్శి వై.ఆదినారాయణ టి.వెంకటేష్ అర్జీ మాలకొండయ్య పి.సుబ్బరాయుడు సుభాని ప్రభావతి శ్రీను దమ్ము దర్గాబాబు వెంకటరమణయ్య డ్రైవర్స్ కార్మికులు పాల్గొన్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: డిసెంబర్ 21న జరగనున్న పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యాధికారి డాక్టర్ ఇమ్రాన్ తెలిపారు. వైయస్సార్ నగర్‌లో జరిగిన ఓ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యు.పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ షేక్ ఇమ్రాన్ పిలుపునిచ్చారు. గురువారం, వైయస్సార్ నగర్ యు.పి.హెచ్.సి కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆరోగ్య కార్యకర్తలకు పల్స్ పోలియోపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ ఇమ్రాన్ మాట్లాడుతూ, అప్పుడే పుట్టిన శిశువు నుండి ఐదు సంవత్సరాలలోపు చిన్నారులందరికీ డిసెంబర్ 21న అన్ని ఆరోగ్య కేంద్రాల్లో పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే, డిసెంబర్ 22, 23 తేదీల్లో ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి, చుక్కలు వేయించుకోని పిల్లలను గుర్తించి వారికి వాక్సిన్ అందిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ కోఆర్డినేటర్ కొండాపురం వెంకటేశ్వర్లు, జిల్లా పీ.హెచ్.పీ అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామ కంఠంలో ఉన్న భూములపై రీ సర్వే

విశాలాంధ్ర-మనుబోలు: గ్రామకంఠంలో ఉన్న భూములకు సంబంధించి రీ-సర్వే చేయడం జరుగుతుందని, గ్రామస్తులు సహకరించాలని ఉప ఎంపిడిఓ శ్రీనివాసరావు తెలిపారు. మనుబోలు పంచాయతీ ఆవరణంలో స్వామిత్వ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ కంచి పద్మమ్మ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ స్వామిత్వ వలన రికార్డులు లేని వారికి ప్రభుత్వ సిబ్బంది గ్రామస్తులకు సంబంధించిన స్థలాలను సర్వే చేసి వారికి ఆ స్థలాలపై యాజమాన్య హక్కులు వచ్చే విధంగా ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహించిందన్నారు. సర్పంచ్ కంచి పద్మమ్మ మాట్లాడుతూ ఈ సర్వే పై మరో రెండు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని, వివాదాలు ఉంటే అటువంటి వాళ్ళు ఫిర్యాదు చేస్తే అటువంటి ఆస్తులపై రెవిన్యూ అధికారులు విచారించి చర్యలు చేపట్టి పరిష్కారం చేయబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఎంపిటిసి దువ్వూరు రాజేశ్వరి, ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, దండు చంద్ర శేఖర్ రెడ్డి, ఉప ఎంపిడిఓ గురుడయ్య, ఇంచార్జి కార్యదర్శి శ్రీహరి తదితరులు ఉన్నారు.

దాతల సహకారంతో వంటగది నిర్మాణం

విశాలాంధ్ర-తోటపల్లి గూడూరు: తోటపల్లి గూడూరు మండలం లోని సౌత్ ఆములూరు మండల పరిషత్ మోడల్ ప్రాథమిక పాఠశాలలో వంటగది నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా దాత బొల్లిని జయరామయ్య మాట్లాడుతూ పేరెంట్స్ మీటింగ్ లో ఇచ్చిన మాట ప్రకారం తల్లిగారి జ్ఞాపకార్థం బొల్లిని రమణమ్మ పేరుతో, వంటగది నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. గ్రామ సర్పంచ్ చెరుకూరు సరళ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరాలంటే సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయడం ఎంతో అవసరం అని అన్నారు. పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు దాతలుగా రావడం అపూర్వ సంఘటనగా పేర్కొన్నారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎస్ వరప్రసాద్ దాతలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా షేక్ అహ్మద్ భాష మాట్లాడుతూ తమ అభ్యర్థన మేరకు పాఠశాలలో వేదిక వంటగది తదుపరి అదనపు తరగతి గదుల నిర్మాణానికి ముందుకు వచ్చిన దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. శుభదిన్ భోజన్లో భాగంగా విద్యార్థులకు రిఫ్రెష్మెంట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చావా రమేష్ నాయుడు, ముప్పవరపు మధుమోహన్, గుడ్లూరు శ్రీధర్ నాయుడు, ఉపాధ్యాయులు కె.వసంత లక్ష్మి, కెవిఫిని, విద్యుల్లత పాల్గొన్నారు.

వ్యవసాయంపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-కలువాయి: మండల కేంద్రమైన కలువాయి బివిఎన్ఆర్ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు గురువారం సాయిల్ హెల్త్ పథకం కింద అవగాహన సమావేశం జిల్లా వనరుల కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆత్మవారు స్కూలు విద్యార్థులను ఉద్దేశించి మన దేశం ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడిన దేశం కాబట్టి విద్యార్థి దశ నుంచే మట్టి ఆవశ్యకత ఉపయోగాలను తెలుసుకోవడం విద్యార్థులకు వివరించారు. నేల ఆరోగ్య పరిస్థితిని కూడా ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకుని వాటి ఆధారంగా ఎరువులను వాడుకోవాలని సూచించారు. ఈ విషయాన్ని మీ తల్లిదండ్రులకు తెలియజేసి భూసార పరీక్షలు తప్పక చేయించు కోవాలని వాటి ఫలితాల ఆధారంగా ఎరువులు వాడుకోవాలని తద్వారా అనవసరపు ఖర్చు తగ్గించుకొని మంచి దిగుబడి పొందవచ్చు అని తెలియజేశారు. ఎడిఏ నెల్లూరు జల వనరుల కేంద్రం మారుతీ దేవి మొక్కకు కావలసిన వివిధ పోషకాలు వాటి ప్రాముఖ్యత స్థూల పోషకాలు, సూక్ష్మ పోషకాలు పూర్తిగా పంటకు అందాలంటే మట్టికి ఉండవలసిన భౌతిక, రసాయనిక లక్షణాలను వివరించారు. పి.అనూష పి.ఏ.సాయిల్ సైన్స్ కృషి విజ్ఞాన కేంద్రం వారు మట్టి నమూనాల ఆవశ్యకత, మట్టి నమూనాలు తీయు విధానం, ఈ నమూనాల విశ్లేషణ, భూసార పరీక్ష కార్డును చూపించి విశ్లేషించి ఫలితాల గురించి వివరించారు. మండల వ్యవసాయ అధికారిచల్లా కళారాణి విద్యార్థులు తల్లిదండ్రులకు తప్పకుండా ఈ విషయాన్ని తెలియజేసి భూసార పరీక్షలు చేయించుకునే విధంగా వారికి చెప్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, సైన్స్ టీచరు, ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం కుల్లూరు రైతు సేవ కేంద్రం నందు రైతులకు భూసార పరీక్షలు వాటి ఆవశ్యకత గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-కలువాయి: కుల్లూరు రైతు సేవా కేంద్రం నందు గురువారం రైతులకు భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏడిఏ జిల్లా వనరుల కేంద్రం సి.మారుతి దేవి మాట్లాడుతూ రైతులకు భూసార పరీక్షల పై మరియు ఎరువుల వాడకంపై ఎరువుల వాడకంపై అవగాహన కల్పించడం జరిగినది. పిఏ సాయిల్ సైన్స్ విజ్ఞాన కృషి విజ్ఞాన కేంద్రం నెల్లూరు వారు సాయిల్ హెల్త్ కార్డు చూపించి రైతులకు మట్టి నమూనా పరీక్షా ఫలితాలను గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చల్లా కళారాణి, ఏఈఓ రామకృష్ణ, విఏఏలు నాగేంద్ర, యశోద, రైతులు పాల్గొన్నారు.

మహిళలకు ప్రత్యేక బస్సులు నడపాలి

విశాలాంధ్ర-ఉదయగిరి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మహిళలకు ప్రత్యేక ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ గడియాల్చి ఎస్సాని, ఉపసర్పంచ్ ముర్తుజా హుస్సేన్‌లు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో బస్సుల్లో మగవారికి సీట్లు దొరకక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు మగవారైన వయోవృద్ధులు, అనారోగ్య సమస్యలతో ఉన్న వారు బస్సు చార్జీలు చెల్లిస్తూ కూడా సీట్లు లేక పోవడంతో నిలబడి ప్రయాణించాల్సిన దుస్థితి ఏర్పడిందని వారు తెలిపారు ప్రభుత్వం వారు తగిన చర్యలు తీసుకొని మహిళలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటుచేయాలని లేదా బస్సుల్లో మగవారికి ప్రత్యేక సీటు సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

వృద్ధాశ్రమంలో మధిర బ్రహ్మరూప్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-కందుకూరు: ఆకలితో ఉన్నవారి ఆకలి తీరుద్దాం వారి కళ్ళల్లో ఆనందాన్ని చూద్దాం అనే నినాదంతో శ్రీ రామసాయి బాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా గురువారం కందుకూరు వాస్తవ్యులు మదిర మధు కుమారుడు బ్రహ్మరూప్ పుట్టిన రోజు సందర్భంగా వారి సహకారంతో ఓగ్దేడు పాపానాయుడుపేట లోని లక్ష్మీ నరసింహ అనాథ మానసిక దివ్యాంగుల వృద్ధాశ్రమంలో ఉన్న వారి మధ్య కేక్ కట్ చేసి వారికి రాత్రి భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు అధ్యక్షులు సేవా హృదయ డా.రవ్వా శ్రీనివాసులు మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా అనాథ మానసిక దివ్యాంగుల వృద్ధాశ్రమంలో ఉన్న వారికి మంచి భోజనం ఏర్పాటు చేయడం ఎంతో పుణ్య ఫలితాలనిస్తుంది అని అన్నారు.

దెబ్బతిన్న రోడ్లను పరిశీలించిన బొబ్బేపల్లి

విశాలాంధ్ర-ముత్తుకూరు: తుఫాను కారణంగా వరద నీరు తిరుమలమ్మ పాలెం గ్రామాన్ని చుట్టుముట్టడం తో గ్రామం లోనికి వెళ్లే రోడ్డు దెబ్బ తగిలింది. నీళ్లు తగ్గిన వెంటనే ఆ తాకిడికి రోడ్డు సగభాగం ఒక 20 మీటర్ల వరకు కూడా కోసుకుపోయింది అని జనసేన సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయ కర్త బొబ్బే పల్లిసురేష్ నాయుడు తెలిపారు. ఈ విషయాన్ని స్థానికులు తెలియజేయడంతో అక్కడికి వెళ్లి పరిశీలించడం జరిగిందన్నారు. ప్రమాదాలు జరిగే పరిస్థితి కాబట్టి త్వరితగతిన ఆ డ్యామేజ్ అయిన రోడ్డు వరకు మరమ్మతులు చేయించే విధంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తో కూడా తెలియజేసి చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గుమ్మినేని వాణి, వెంకటాచలం మండలం కార్యదర్శి సందూరి శ్రీహరి, స్థానికులు నంద, మస్తానయ్య, అశోక్, సాగర్, యశ్వంత్, చెంచయ్య, తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ హైస్కూల్లో రక్త నమూనా నిర్ధారణ పరీక్షలు

విశాలాంధ్ర-కొండాపురం: మండల కేంద్రమైన కొండాపురంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కొండాపురం మండల కన్వీనర్ తాటికొండ నవీన్ ఆధ్వర్యంలో 6 నుండి 10 తరగతుల విద్యార్థులకు "రక్త నమూనా నిర్ధారణ పరీక్షలు" నిర్వహించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణ మాట్లాడుతు ప్రతి వ్యక్తి తన రక్తవర్గం తెలుసుకొని ఉండటం తమ కనీస బాధ్యత అని, రక్త గ్రూప్‌లను తెలుసుకోవడమే కాకుండా ఆపదలో వున్నవారికి రక్తదానం చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. కొండాపురం రెడ్ క్రాస్ కన్వీనర్ తాటికొండ నవీన్ మాట్లాడుతూ రక్త వర్గ నిర్ధారణ చేయించుకోవడం వల్ల అత్యవసర సమయంలో మీకు రక్తం అవసరమైనప్పుడు బ్లడ్ గ్రూప్ తెలుసుకొని వుండటం ముఖ్యమని అన్నారు. రక్తదానం ఆవశ్యకతని తెలుపుతూ రక్త నిర్ధారణ ఆవశ్యకతని తెలిపారు. కొండాపురం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణ, ఉపాధ్యాయులు, రెడ్ క్రాస్ కొండాపురం మండల కన్వీనర్ తాటికొండ నవీన్, రెడ్ క్రాస్ సిబ్బంది పద్మ, శేషమ్మ, అనిల్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర-కలువాయి: నెల్లూరు జిల్లా కలువాయి మండలాన్ని తిరుపతి జిల్లా లో కలపాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించాలం టూ జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. గురువారం రిలే దీక్షల్లో ముస్లిం నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తమ ఉద్యమం పూర్తిగా శాంతియుతంగా కొనసాగుతుందని, ప్రజల సహకారం మరింత విస్తరిస్తోందని జేఏసీ నాయకులు తెలిపారు.

కష్టాలలో కనిపించే నిజమైన అండ దండ డాక్టర్ ప్రణీత్

విశాలాంధ్ర-ఆత్మకూరు: ఆత్మకూరు మండలం నువ్వూరు పాడు పంచాయతీ ఎస్సీ కాలనీలో డాక్టర్ వింజం దొరసానమ్మ ట్రస్ట్ ద్వారా ఒంటరి మహిళ కోలా నాగమణి దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతుండటం తెలిసిన వెంటనే డాక్టర్ వింజం దొరసానమ్మ మెమోరియల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ ప్రణీత్ మానవత్వంతో స్పందించి ఆమె పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని,నాలుగు నెలలకు సరిపడే నిత్యావసర సరుకులనుడాక్టర్ ప్రణీత్ నేత్రుత్వం లో వింజం దొరసానమ్మ ట్రస్ట్ తరపున అందజేశారు. ఈ సహాయాన్నిట్రస్ట్ సభ్యుడు తోడేటి అశోక్ ద్వారా ఆమె ఇంటికే వెళ్లి స్వయంగా అందించారు. ఈ కార్యక్రమం అనంతరం డాక్టర్ ప్రణీత్ చౌదరి ఆదేశాల మేరకు తోటి ట్రస్ట్ సభ్యులద్వారా 14వ తేదీ ఆదివారం జరగనున్న మెడికల్ క్యాంపు ఏర్పాట్లు కోసం గండ్లవీడు గ్రామాన్ని సందర్శించి సర్పంచ్, గ్రామస్థుల సూచనల సహాయంతో పంచాయతీ బిల్డింగ్ అనుమతులు తీసుకున్నారు. 14వ తేదీ జరగబోవు మెడికల్ క్యాంప్ నందు ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేస్తామంటూ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ మెడికల్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ విధంగా ప్రజల ఆరోగ్యం పట్ల, పేదలకు ప్రణీత్ చౌదరి చేస్తున్న కార్యక్రమాల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రైతులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర-ఉదయగిరి: స్థానిక పట్టణంలోని రైతు సేవ కేంద్రంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రబీ పంటల సాగు మేలైన సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతులు శాస్త్రవేత్తలు తో చర్చ గోష్టి నిర్వహించినట్లు ఉదయగిరి సహాయ వ్యవసాయ సంచాకులు పి చెన్నారెడ్డి తెలిపారు పొదలకూరు ఏ ఆర్ ఎస్ శాస్త్రవేత్త డాక్టర్ వి సురేఖ దేవి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత రబీ సీజన్లో మొక్కజొన్న జొన్న వరి పంటలు ఎక్కువగా సాగు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి ఎస్ రామ్మోహన్ మాట్లాడుతూ వివిధ పంటలలో సమగ్ర ఎరువుల యాజమాన్యం కలుపు నివారణ గురించి వివరించారు ఈ కార్యక్రమంలో దుత్తలూరు వరికుంటపాడు మండల వ్యవసాయ అధికారులు సిహెచ్ మదనమోహన్ ఎన్ సునీల్ కుమార్ ఏఈవోలు విఏఏలు రైతులు పాల్గొన్నారు.

ఏపీ ఎన్జీవో అసోసియేషన్ కావలి యూనిట్ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-కావలి: కావలి ఎంపీడీవో ఆఫీసు ప్రాంగణము నందు ఏపీ ఎన్జీ జీవో అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించడమైనది. ఈ యొక్క ఎన్నికలలో ఎస్ శివకుమార్ ను ప్రెసిడెంట్‌గా అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్.శివకుమార్ ఉద్యోగులందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, ప్రభుత్వం నుండి ఉద్యోగులకు రావలసిన బకాయిలను ఒక ఏపీ ఎంజి జీవో అసోసియేషన్ మాత్రమే సాధించగలదాని, ఉద్యోగుల యొక్క సమస్యలకే ఎలాంటి పోరాటాల కైనా వెనకాడబోనని తెలియజేశారు .నూతన కార్యవర్గ సభ్యుల వివరాలు ..ప్రెసిడెంట్ - ఎస్ శివకుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ - డాక్టర్ పి.ప్రతిమ ,వైస్ ప్రెసిడెంట్ ఉమెన్ - సిహెచ్. శ్రీదేవి, ఎంపీడీఓ. వైస్ ప్రెసిడెంట్ (1)-మీ వెంకటేశ్వరరావు,వైస్ ప్రెసిడెంట్ (2)-జె వీరయ్య, వైస్ ప్రెసిడెంట్ (3)-కె. రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ (4)- ఓ.సుజల్ కుమార్, సెక్రటరీ - డివి నాగరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ -బి.ఉషారాణి, జాయింట్ సెక్రటరీ ఉమెన్ - వై ప్రశాంతి,జాయింట్ సెక్రటరీ (1)-ఏ. వేణు కుమార్ జాయింట్ సెక్రెటరీ(2)- ఎన్ బసవ మోహన్, జాయింట్ సెక్రెటరీ(3)-ఎన్. పల్లవి, జాయింట్ సెక్రెటరీ(4)-బి. రూబెన్, జాయింట్ సెక్రెటరీ(5)-కె భాస్కర్, జాయింట్ సెక్రెటరీ (6)-డి.అరుణ్ కుమార్, జాయింట్ సెక్రెటరీ(7)-జి.సుధా పై కార్యక్రమానికి అన్ని ప్రభుత్వ శాఖల నాన్ గజిటెడ్ ఉద్యోగులు, గజిటెడ్ అధికారులు పెద్ద ఎత్తున హాజరై నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు.

కోర్టు భవన సముదాయంలో ఘనంగా మానవ హక్కుల దినోత్సవం

విశాలాంధ్ర-కావలి: కావలి మండల న్యాయ సేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ హక్కులదినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్ర క్రమానికి అతిధులుగా కావలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఇ.సుధాకర్ రావు, అడిషనల్ జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జి.విక్రం సిన్హ స్పెషల్ మేజిట్రేట్ పరశురాం హాజరైనారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఇ.సుధాకర్ మాట్లాడుతూ సమాజంలో మానవుని జీవితాన్ని గౌరవప్రదంగా భద్రంగా స్వేచ్ఛగా జీవించి కలిగే పరిస్థితుల్ని కల్పించడానికి అందరికీ సమాన అవకాశాలు కల్పించడానికి సమాజ స్థాపనకు ఐక్యరాజ్యసమితి 1948 సంవత్సరముడిసెంబరు 10వ తేదీన మానవహక్కులు ప్రవేశ పట్టారని, అలాగే జాతి, వర్గ, లింగ బేదాపి ప్రాయాలు లేకుండా అందరికి సమానత్వం, అందించేందుకు, ఈ హక్కులు ఉపయోగ పడతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమానికి సీనియర్ న్యాయవాది జి.మాలాద్రి ఎ.జగన్ మోహన్ ఏపీపీ మృదుల లీగల్ ఎయిడ్ మెంబర్ ఐ.సాయిప్రసాద్, లోక్ అదాలత్ మెంబర్ మాలకొండ రెడ్డి న్యాయ వాదుల సంఘం జనరల్ సెక్రెటరీ రుషి కుమార్ ఇతర సీనియర్ జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కక్షిదారులు, ప్రజలు పాల్గొన్నారు. న్యాయ వాదులు అక్కడ వున్న ప్రజలకు మానవ హక్కుల మీద అవగాహన కల్పించారు.

టింబర్ డిపోను ప్రారంభించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

విశాలాంధ్ర-కావలి: కావలి పట్టణం మద్దూరుపాడు సమీపంలో గురు వారం ధరణి సామిల్ అండ్ టింబర్ డిపోను ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఘనంగా ప్రారం భించారు. ఈ సందర్భంగా స్థానిక కార్యనిర్వాహకులు, వార్డు నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి సన్మానం చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి, ధరణి సామిల్ ప్రాంగణాన్ని సందర్శించారు. తరువాత డిపో యజమాని రమేష్ బాబు కుటుంబానికి శుభాకాంక్షలు తెలుపుతూ, కొత్త వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. స్థానికంగా ఉపాధి అవకాశాలు ఏర్పడుతాయని, చిన్న వ్యాపారులకు ఇది ఉపయోగకరంగా మారుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, వ్యాపారులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో మానవ హక్కుల పై అవగాహన

విశాలాంధ్ర-విడవలూరు: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి అధ్యాపకురాలు పి.ప్రియాంక ఆధ్వర్యంలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బి సుజాత మాట్లాడుతూ మానవ హక్కుల పై అవగాహన కల్పించారు భారత రాజ్యాంగంలో దేశంలోని ప్రతి పౌరుడు స్వేచ్ఛగా జీవించేందుకు హక్కులను కల్పించడం జరిగిందన్నారు మానవ హక్కులకు భంగం కలిగితే కోర్టులను ఆశ్రయించి న్యాయం పొందవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్.మధు అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

పంచాయతీ కార్యాలయానికి బీరువా వితరణ

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలం పోలినేని పాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంనకు సంబంధించి సదరు గ్రామ వాస్తవ్యులు తూమాటికోటయ్య కుమారులు తూమాటి వెంకటేశ్వర్లు మరియు తూమాటి వెంకట నరసింహం (ఏ.ఈ.విద్యుత్ శాఖ) బీరువాను బహుకరించినారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనుమోలు అమరేశ్వరి మరియు యం.పి.టి.సి.సభ్యులు చింతలపూడి రవీంద్ర, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొని దాతలను ప్రత్యేకం గా అభినందనలు తెలియజేశారు.

బోగోలు చెరువు కలుజు ధ్వంసం ఆక్రమణదారుల పనే

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు సాగునీటి చెరువు దక్షిణ కలుజు ధ్వంసం ఆక్రమణదారుల పనేనని, తక్షణం వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, నీరు వృధా కాకుండా తక్షణ మరమ్మతులు చేపట్టాలని బోగోలు చెరువు సాగునీటి సంఘం సభ్యులు, రైతులు ఇరిగేషన్ ఏ ఈ జితేంద్ర రెడ్డికి ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న ఏ ఈ చెరువు కలుజును మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు తో కలిసి పరిశీలించాడు. వెంటనే తాత్కాలిక మరమ్మతులు చేపడుతామని, వేసవిలో నీళ్లు తగ్గిన తరువాత శాశ్వత మరమ్మతులు చేస్తామన్నారు. అయితే బోగోలు చెరువు లోతట్టు ప్రాంతాలలో అక్రమంగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన కొందరు వ్యక్తులే ఈ దుశ్చర్యలకు పాల్పడ్డారని రైతులు ఆరోపిస్తున్నారు. పై కార్యక్రమంలో సాగునీటి సంఘం అధ్యక్షుడు వెంకటేష్, ఉపాధ్యక్షుడు శ్రీధర్ పలువురు రైతులు ఉన్నారు.

ప్లాస్టిక్ వాడకంపై అవగాహన

విశాలాంధ్ర-నెల్లూరు: బోగోలు మండలం కడ నూతల రామిరెడ్డి సుబ్బరామి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల స్పెషల్ క్యాంపులో భాగంగా రెండవ రోజు కొండ బిట్రగుంట గ్రామంలో ప్లాస్టిక్ వాడకంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు ప్రజలతో కలిసి మాట్లాడుతూ ప్లాస్టిక్ బ్యాగ్, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలని, గుడ్డ లేదా నారసంచులు వాడాలని సూచించారు. ప్లాస్టిక్‌ను వాడకం వల్ల కేన్సర్ భారిన పడే అవకాశముందన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు వల్ల భూమి, నీరు, గాలి, కాలుష్యం అవుతున్నాయని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం మన వంతు గా ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా ఆపేసి ప్రత్యామ్నాయం చూసుకోవాలని కోరారు. తదనంతరం ఏకో ఫ్రెండ్లీ బ్యాగ్స్ గ్రామ ప్రజలకు ఇంటింటికి పంచుతూ ప్లాస్టిక్ సంచి వద్దు గుడ్డసంచే ముద్దు అంటూ నినాదాలు చేశారు. పై కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఏ కిరణ్ కుమార్, గ్రామ ప్రజలు, పాఠశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కొమ్మలపూడి బ్రిడ్జి కింద రోడ్డుకు మరమ్మతులు చేపట్టరా!

సూటిగా ప్రశ్నిస్తున్న ప్రజలు

విశాలాంధ్ర-మనుబోలు: కొమ్మలపూడి బ్రిడ్జి కింద రోడ్డు కు మరమత్తులు చేపట్టారా అంటూ స్థానిక ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ రోడ్డుపై దృష్టి పెట్టే నాథుడే లేడా అంటూ విమర్శలు వస్తున్నాయి. మనుబోలు మండలం కొమ్మలపూడి బ్రిడ్జి వద్ద గత కొద్ది రోజులుగా కురిసిన వర్షానికి నీరు నిలిచి ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తుంది. ఆటోలు ద్విచక్ర వాహన చోధకులు వెళ్లాలంటే నరకాన్ని తలపిస్తోంది. అంతేకాకుండా ఎన్నో వాహనాలు బ్రిడ్జి కింద ఇరుక్కుపోవడంతో తిరిగి జగన్ కాలేజీ రోడ్డు మీదగా వెళ్ళవలసి వస్తుంది. వర్షాకాలంలో ఈ రోడ్లపై ప్రయాణించాలంటే నరకాన్ని తలపిస్తుంది. ముఖ్యంగా ద్విచక్ర వాహన చోధకులు ఇటీవల జారిపడి గాయాల పాలైనట్లు కూడా స్థానికులు ఆరోపణలు చేస్తున్నారు. మూడు గ్రామాలకు వెళ్లే ఈ మార్గంలో అధికారులు కానీ నాయకులు కానీ కన్నెత్తి చూడకపోవడం విమర్శలకు దారితీస్తుంది. ముఖ్యంగా రైతులు రాకపోకలు సాగించాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైల్వే కాంట్రాక్టర్లు బ్రిడ్జి కింద కంకర అడ్డదిడ్డంగా వేయడంతో వాహన దారులు జారి పడుతున్నారు. ప్రస్తుతం అక్కడ ఉన్న గతుకులు, గుంటలు మయంగా రోడ్డు బ్రిడ్జి కింద వర్షపు నీరు చేరి చిత్తడి చిత్తడిగా మారి అధ్వానంగా ఉంది. రాత్రి వేళల్లో ప్రయాణం నరకాన్ని తలపిస్తోందంటూ వాహన చోదకులు ఆరోపణలు చేస్తున్నారు. ఇకనైనా కొమ్మలపూడి బ్రిడ్జి కింద బురదమయంగా ఉన్న రోడ్డును ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పందించి కొమ్మలపూడి బ్రిడ్జి కింద బురద మయంగా ఉన్నా గుంటలను తాత్కాలిక మరమ్మతులు చేయాలని ముద్దుమూడి, చెరుకుమూడి, కొమ్మలపూడి గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

న్యూ ఎస్.పి. కాలని పాఠశాల సందర్శన

విశాలాంధ్ర-రాపూరు: మండలం లోని ఎంఎ పి స్కూల్ కొత్త హరి జన వాడ పాఠశాలను గురువారం వి.అనీల్ కుమార్ సందర్శించారు. ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా ప్రవేశ పెట్టిన జి-ప్లాన్ కార్యక్రమ నిర్వహణను పరిశీలించారు. జి.ప్లాన్ 75 రోజుల ప్రణాళికను పటిష్టంలగా అమలు పరిచి సామర్ధ్యాలను సాధించాలని సూచించారు. అందులో భాగంగా జాదూయీ పితారా కిట్‌ను పరిశీలించారు. భౌతికాభి వృద్ధి ఆక్టివిటీస్ పరిశీలించారు. పిల్లల సామర్థ్యాల పట్ల సంతృప్తి వ్యక్తపరిచారు. రికార్డులను పరిశీ లించారు. ఈ కార్యక్రమంలో సిఆర్ పి.మురళి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.